క్లుప్తంగా

కెమిస్ట్, డ్రగ్గిస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

భువనగిరి: పట్టణంలోని దీప్తి హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్టుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యరవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చిరందాసు ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండూరు అంజయ్య, కోశాధికారిగా కొండూరు భాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి కె శ్రీనివాస్, కోశాధికారి రాజు,సభ్యులు కృష్ణకుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ యువజన సంఘం..

మోటకొండూర్ : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో గౌడ యువజన సంఘం కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బ బ్బురి మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా నల్లమాస మనోజ్, నవీన్, సెక్రటరీగా ప్రవీణ్, మధు, ట్రెజరర్‌గా సుధాకర్, ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, భాను, జహంగీర్, భువన్,బాలాజీ, శ్రీనివాస్, సాయి, దయాకర్, నాగరాజు, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి



ధాన్యం పరిశీలిస్తున్న
జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

బొమ్మలరామారం : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ సూచించారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం తనిఖీ చేశారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓ దుర్గేశ్వరి, ఏఈఓ వెంకటేష్, మౌనిక రెడ్డి, స్రవంతి పాల్గొన్నారు.

కంటి, దంత వైద్య శిబిరం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో పద్మశాలి అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి, దంత వైద్యశిబిరం నిర్వహించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ భవనంలో నిర్వహించిన శిబిరంలో ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నామాల అశోక్, కార్యదర్శి మాచర్ల రంగయ్య, స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి, రాపోలు బావనాఋషి, కర్నాటి గోరక్‌నాథ్, సంజీవ్‌మూర్తి, రమేష్, తడక మోహన్, అవ్వారు చేతన్, వెంకటయ్య పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేటలో పెండింగ్‌లో ఉన్న ఆర్‌ఓబీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఆదివారం బ్రిడ్జి నిర్మాణ పనుల వద్ద ఆందోళన చేశారు. . ఆర్‌ఓబీ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలుపెట్టి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పనులు పూర్తి కాలేదన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు కవిడె మహేందర్, కుండె అయిలయ్య, చంద్రయ్య, బీరయ్య, పంజాల సురేష్, శ్రీనివాస్, ముజిబియా పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్మాణాలు చేపట్టొద్దు

భువనగిరిటౌన్: ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్మాణాలు చేపట్టొద్దని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేశం అన్నారు. ఆదివారం పట్టణంలోని అర్బన్‌కాలనీలోని రైల్వే స్టేషన్ వద్ద అండర్‌పాస్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ సోహెల్, సాజిద్, జావిద్, సాయి తదితరులు ఉన్నారు.

ఘనంగా కాటమయ్య పండుగ

అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవికాలవ్‌లో ఆదివారం కంఠమహేశ్వర స్వామి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బొమ్మగాని అంజయ్య, లక్ష్మయ్య, కంబాల వీరయ్య, అంబయ్య, మోల్కపూరి శ్రీకాంత్ , బైరెడ్డి సందీప్ రెడ్డి, కప్పల రాజేష్, షకీల్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని రేణికుంట గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గుర్రై బండి మల్లయ్యకు చెందిన 50 గొర్రెలు మృతిచెందాయి. ఆదివారం ఆ కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. చెంగిచెర్ల కురుమ యువ చైతన్య సమితి, కురుమ సంఘం సహకారంతో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నరసింహ రూ.23 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్, జూకంటి ప్రవీణ్ కుమార్, కడకంచి కిరణ్, గుడుగుంట్ల పర్వతాలు, వెంకటేష్, బీరయ్య, వైస్ చైర్మన్ నారిగే రమేష్, శ్రీను, వీరయ్య, రాములు పాల్గొన్నారు.

● యంత్రం.. సాగు మంత్రం

రామన్నపేట : వ్యవసాయంలో యాంత్రీకరణ పెరుగుతోంది. ఒకప్పుడు దుక్కి దున్నాలన్నా.. విత్తనాలు వేయాలన్నా.. ఎరువులు చల్లాలన్నా.. కలుపు తీయాలన్నా.. ఇలా ప్రతి పనికి కూలీల పైనే ఆధారపడి వ్యవసాయం చేసేవారు. రోజు రోజుకు కూలీల కొరత పెరుగుతుండడంతో రైతులు పాత పద్ధతులకు స్వస్తి పలికి .. ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దున్నకం దగ్గర నుంచి మొదలు పెడితే పంట కోసి నూర్పిడీ చేసి తూకం వేసే వరకు రైతులు యంత్రాలనే ఉపయోగిస్తున్నారు. దున్నకాలకు ట్రాక్టర్లను, ఎరువులు, కలుపు నివారణ మందుల పిచికారికి డ్రోన్లను, వరికోతలకు హార్వెస్టర్లను, తాలు పట్టడానికి ప్యాడీ క్లీనర్లను, కోసిన గడ్డిని ఏరి కట్టలు కట్టడానికి కూడా యంత్రాలనే ఉపయోగిస్తున్నారు. ఆధునిక యంత్రాల వినియోగంతో సమయం, డబ్బు ఆదా అవుతుండడంతో సాగులో యంత్రాల వాడకం గణనీయంగా పెరిగింది.



రామన్నపేట : వరి కోస్తున్న హార్వెస్టర్



రామన్నపేట : ధాన్యం శుభ్రం చేస్తున్న ప్యాడీ క్లీనర్



రామన్నపేట : గడ్డిని కట్టలు కడుతున్న యంత్రం

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న
కలెక్టర్ హనుమంతరావు

భూదాన్‌పోచంపల్లి : మండలంలో పైలట్ ప్రాజెక్ట్ గ్రామంగా ఎంపికైన వంకమామిడి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. బిల్లులు వచ్చాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. హార్వెస్టర్‌లో పడి తన కుమారుడు ఇరుకు శివ చేయి కట్ అయ్యిందని.. తాము నిరుపేదలం అని న్యాయం చేయాలని బాధితుడి తల్లిదండ్రులు మల్లేశ్, నర్సమ్మ విలపిస్తూ కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ స్పందిస్తూ ఎస్‌ఐకు ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, ఇంచార్జ్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్‌ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఏఎస్‌ఓ రోజా, డీటీ సీఎస్ బాలమణి, ఏఓ శైలజ, పీఏసీఎస్ సీఈఓ సద్దుపల్లి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ పై అవగాహన

భువనగిరి : పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జనజాగరణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వక్ఫ్ చట్ట సవరణ–2025పై అవగాహన సదసస్సు నిర్వహించారు. న్యాయవాది పాశం శ్రీధర్ మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణలో పేద ముస్లింకు నన్యాయం జరుగుతుందన్నారు. జనజాగరణ అభియాన్ కన్వీనర్ దుర్గపతి లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, నాయకులు కోల్లోజు శ్రవణ్‌కుమార్, ఆకుతోట రామకృష్ణ, బోర్ర రాకేష్, ఎండి మహమూద్,వైజయంతి, కపిల్, ఉడుత భాస్కర్, నర్సింహ రావు, రాళ్ల బండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, సంతోష్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం శ్రీధర్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోటకొండూర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మోటకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2001–02బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదిరెడ్డి, మూరబాలగంగాధర్ రెడ్డి, వెంకటేశం, శ్రీనివాసచార్యులు, మోహనాచార్యులు, అంజిరెడ్డి, చంద్రయ్య, పూర్వవిద్యార్థులు బచ్చ శ్రీశైలం, సంజీవరెడ్డి, స్వప్న,శ్రీశైలం పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని కాల్వపల్లి ప్రాథమిక పాఠశాలలో ఏడవ తరగతి చదివిన 2002– 03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, గురువులు వీ ఆనంద్‌బాబు, సీహెచ్ శ్రవణ్‌కుమార్, జీ జగన్‌మోహన్, ఇంజ ప్రభాకర్, పూర్వ విద్యార్థులు కళ్లెం రాజు, కాకల్ల ఉపేందర్, లింగం, రమేష్, సురేష్, సిద్ధులు ప్రవీణ్ కుమార్, మహేష్, శ్రీకాంత్, లలిత, విజయ, రజిత, శ్రీలత, శోభ పాల్గొన్నారు.



రాజాపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న
పూర్వ విద్యార్థులు

దేశానికి నరేంద్ర మోదీ పాలన శ్రీరామ రక్ష

రామన్నపేట : దేశానికి నరేంద్ర మోదీ పాలన శ్రీరామ రక్ష అని బీజేపీ కిసాన్‌మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం పార్టీ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు వనం అంజయ్య నివాసగృహంలో స్థానిక నాయకులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దావనూరి వెంకటేశం, బైరబోయిన రమేష్, చిన్నపాక స్వామి, గాదె మల్లయ్య, గోపగోని అశోక్, నకిరేకంటి శ్రీను, కై రంకొండ సంతోష్‌కుమార్, ఘట్కు శ్రీను, సైదులు పాల్గొన్నారు.



రామన్నపేట : మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని
వీక్షిస్తున్న గోలి మధుసూదన్‌రెడ్డి, నాయకులు

'మన్‌కీ బాత్'ను వీక్షించిన బీజేపీ నాయకులు

మోత్కూరు : మండల కేంద్రంలో ఆదివారం మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్, నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, కె.నాగార్జునరెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, జినుకల దశరథ, సజ్జనం మనోహర్, కందుకూరి ప్రకాష్, చేకూరి మల్లేష్, అంజయ్య, విజయలక్ష్మి, సోమేశ్వరి, ఎడ్ల రాము పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాశం భాస్కర్‌గౌడ్, ప్రభాకర్, శేఖర్, జగన్మోహన్‌రెడ్డి, సదానందం, రామచందర్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, వంశీగౌడ్ పాల్గొన్నారు.

ఊర చెరువు అలుగు పరిశీలన



చెరువు అలుగు పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ఊరచెరువు అలుగు ప్రాంతాన్ని ఆదివారం బీజేపీ నాయకులు పరిశీలించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వరద నీరు సాఫీగా దిగువకు వెళ్లేలా తక్షణమే ముందు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, పట్టణ, మండల అధ్యక్షుడు కడారి కల్పన, కై రంకొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, నాయకులు చినుకని మల్లేశం, ఊడుగు వెంకటేశం, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, వనం ధనుంజయ్య, కడవేరు పాండు, కడారి అయిలయ్య, రాధారపు సత్తయ్య పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల రాజీనామా

బీబీనగర్: మండలానికి చెందిన పలువురు బీజేవైఎం నాయకులు ఆదివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వారిలో దేవరుప్పల పృథ్వీరాజ్, పెంచిక సత్యశివ సాయి ప్రసాద్, గోరుకంటి శివకుమార్, ఆకుల సాయికుమార్ ఉన్నారు.

భువనగిరిలో కురిసిన వర్షం



భువనగిరిలో కురుస్తున్న వర్షం

భువనగిరి : భువనగిరి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఆదివారం ఉదయం వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంతో పట్టణంలో రోడ్లు జలమయ్యాయి. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

రజతోత్సవ సభకు తరలిన బీఆర్‌ఎస్ నాయకులు



సభకు బయలుదేరుతున్న బస్సులను ప్రారంభిస్తున్న గుట్ట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య



ఆలేరులో వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న
మాజీ హోం మంత్రి మహమూద్ అలీ



యాదగిరిగుట్ట రూరల్ : బీఆర్‌ఎస్ జెండా
ఆవిష్కరిస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

పహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళి

చౌటుప్పల్ : కశ్మీరులోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జిల్లా చంద్రం, ప్రతినిధులు సుంకి గణేష్, కర్నాటి శ్యాం ప్రసాద్, పిల్లలమర్రి అశోక్, కర్నాటి శంకరయ్య, పున్న సత్యనారాయణ, జిల్లా భిక్షం, యాదగిరి, రామకృష్ణ, గోశిక కరుణాకర్, రవి, శేఖర్, కిషన్ లాల్, గణేష్, రాబిన్‌సింగ్, దినేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : జమ్ము కశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకురాలని ఆదివారం పలువురు ముస్లింలు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జహింగీర్, ఖలీల్,మస్తాన్, ఇస్మాయిల్, మోల్‌సాబ్, ఇసూబ్,యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి చెరువు కట్ట వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు బయ్యని రాజు, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, రఘువర్ధన్‌రావు, సజ్జనం మనోహర్, ఎండి మజీద్, కందుకూరి యాదగిరి, ఎడ్ల రాములు, తాటి కరుణాకర్, వట్టిపు రాములు, కన్నెబోయిన సతీష్, పసల అంజయ్య, శ్రీను, బుర్ర పృథ్వీక, బుర్ర తేజస్వి, సమ్రిన్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న
క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు



మోత్కూరు : కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న
నాయకులు

రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటాం

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ : రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును ఆదివారం ఆయన సందర్శించారు. వర్షానికి తడిసిన రైతుల ధాన్యం కుప్పలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షానికి తడిసిన ధాన్యం సైతం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తుందన్నారు. ఉందన్నారు. మార్కెట్ యార్డులో వర్షం వరద నీటితో ధాన్యం తడవకుండా ఉండేందుకు నూతనంగా నిర్మించాల్సిన సీసీ ప్లాట్ ఫామ్, ఇతర నిర్మాణాల గురించి మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తహసీల్దార్ హరికృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, పీఏసీఎస్ సీఈఓ ఎరుకల రమేష్, మాజీ సర్పంచ్‌లు పబ్బు రాజు, సుర్వి నర్సింహ, డైరెక్టర్లు సప్పిడి సంజీవరెడ్డి, పబ్బు శ్రీకాంత్, గౌస్‌ఖాన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న
ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర



భువనగిరి : తుక్కాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న
కాంగ్రెస్ నాయకులు

భువనగిరి: రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తుక్కాపురం, గౌస్‌నగర్ గ్రామాలలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కనకుంట్ల రేఖబాబురావు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, నాయకులు కోట మహేందర్, ఏడుమేకల మహేష్, చందు, ఉప్పలయ్య, కృష్ణ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

అడ్డగూడూరు : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ కన్నెబోయిన గంగరాజు అన్నారు. ఆదివారం మండలంలోని డి.రేపాక గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మ గోటి, గ్రామశాఖ అధ్యక్షుడు చిప్పలపల్లి పరుశురాములు మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి , టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, మార్కెట్ డైరెక్టర్ చిత్తలూరి సోమన్న, చెడె మహేందర్, నాయకులు లింగాల సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, ఖమ్మంపాటి మధు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పద్మశాలి సంఘం ఎన్నికలు



కౌంటింగ్ నిర్వహిస్తున్న పద్మశాలి సంఘం
ఎన్నికల స్టీరింగ్ కమిటీ సభ్యులు

సంస్థాన్ నారాయణపురం: పుట్టపాక పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్ష స్థానం కోసం .గజం సత్యనారాయణ, కొలను వెంకటేశంలో పోటీలో నిలిచినారు. 8మంది కార్యవర్గ సభ్యులకు 19మంది బరిలో నిలిచారు. మొత్తం 1276 ఓటర్లుకు 989 మంది ఓట హక్కును వినియోగించుకున్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహిత గజం గోవర్ధన్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంచనీయమై సంఘటనలు జరగకుండా పోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు. కాగా మునుగోడుకు వెళ్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పుట్టపాకలో కాసేపు ఆగారు. పద్మశాలి ఎన్నికపై ఆరా తీశారు. చేనేత నాయకులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

నేడు భూ భారతిపై అవగాహన

సంస్థాన్ నారాయణపురం:తెలంగాణ భూ భారతి చట్టం–2025పై ఉమండల కేంద్రంలోని ఉజెడ్పీ బాలుర పాఠశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నటట్లు ఆదివారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ప్రజాప్రతినిధులు, కలెక్టర్ హనుమంత్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు.

వాటర్‌ప్లాంట్ మెటీరియల్ అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లో గల వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురైంది. ఆదివారం ఎల్లంల సంజీవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ మరమ్మతులకు అవసరమైన మెటీరియల్‌ను ఫౌండేషన్ చైర్మన్ ఎల్లంల సంజీవరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ , పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు ఉగ్గె నరేష్, మురళీకృష్ణ, నోముల కృష్ణమూర్తి, కిరణ్, లోడి రాజు ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు అన్యాయం

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ పాలనలో ముస్లీంలకు అన్యాయం జరిగిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనువాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వక్ఫ్ బోర్డు భూములు 80 శాతం ముస్లీంల నాయకుల చేతిలో ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డును అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఐఎం నాయకులు బాగుపడుతున్నారని ఆరోపించారు. బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇంద్రారెడ్డి, నాయకులు మేడి సాగర్, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, మత్స్యగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

భువనగిరిటౌన్: పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా వద్ద ఆదివారం కాంగ్రెస్ సేవా దళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, సామల రవీందర్, ప్రకాష్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

వలిగొండ : వచ్చే నెల 2న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి 4లేబర్ కోడ్‌లను మార్చి కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తూర్కపల్లి సురేందర్,నరసింహ, రాములు, ఎడవెల్లి ఎల్లమయ్య, రాములు, రేణుక, శ్రీరాములు, సత్తయ్య, అంజయ్య పాల్గొన్నారు.


ఆపరేషన్ కగార్‌ను ఆపాలి



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఆపరేషన్ కగార్ వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పగడాల శివ, గోరుకంటి ముత్యాలు, పోతగల్ల నర్సింహ, సంతోష్‌కుమార్, సంజయ్, మహేశ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన ఉండాటి మల్లేశ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును ఆదివారం కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి, ప్రధానకార్యదర్శి పెద్దిరెడ్డి యాదగిరి అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు మైపాల్, పరమేశ్, రాజు, రాజారాం , షేక్ రసూల్, నవీన్, పెద్ద నర్సింహ, వెంకటేశం, చింతల ఉపేందర్, శరత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన మునుకుంట్ల ధనుంజయ్య ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని వాటికి జంగారెడ్డి పరామర్శించి రూ.12వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ లావణ్యదేవేందర్‌రెడ్డి, వాకిటి బాల్‌రెడ్డి, సురకంటి లింగారెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి,ఎం. శ్రీనివాస్, దోసపాటి కృష్ణ,కొయ్యడ బాలరాజు పాల్గొన్నారు.

సామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

సామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.5వేలు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మునుకుంట్ల నరేశ్, మద్ది తశ్వంత్‌రెడ్డిలకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇంద్రియాల గ్రామానికి చెందిన గరిసె అశిష్ కుటుంబానికి భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.11వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శనిగారం పాండు, చింతల ఉపేందర్, సుర్వి రాము, పానుగంటి లింగస్వామి, బుర్రి రమేశ్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.